సంక్షేమ పథకాల అమలు ఘనత జగన్‌దే



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలను సత్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాల అమలు చేసిన ఘనత దక్కించుకున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలో నిర్వహిస్తునన వైఎస్సార్ ఆసరా–మనసారా ఆరవ రోజు ఆదివారం మహిళలు పోటెత్తారు. 10 వేల మందికి పైగా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు చెక్కును అందించి, సత్కరించారు. ఈ సందర్భంగా రంగనాథరాజు మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలోనే రూ.1300 కోట్లు సంక్షేమాన్ని అందించారని తెలిపారు. ఎలాంటి పైరవీలు లేకుండా సంక్షేమాన్ని అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదని పేర్కొంన్నారు. మంచి జరిగిన ప్రతీ కుటుంబం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి టీడీపీ నాయకులు ఓర్వలేక, మహిళలను బెదిరిస్తున్నారన్నారు. సంఘాల్లోకి పిలిచి బెదిరిస్తున్నారన్నారు. మహిళల హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ చంద్రముఖిని తరిమి కొట్టాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఇప్పటికే 2014లో బంధించామని, మరోసారి ప్రజల మీదకు వచ్చి విలయ తాండవం చేయడానికి వస్తుందని మహిళలంతా ఏకతాటిపై తరమి కొట్టాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నరసాపురం పార్లమెంటు ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరి సుభాషిణి, ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుగొండ మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజనీ, దిరిశాల విజయలక్ష్మీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గణేషుల శేషవేణి గొట్టుముక్కల సోనీయా రాణి, గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష, ఇళ్ల చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



తూర్పుపాలెంలో ఆత్మీయ విందులో వడ్డిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, ఉమాబాలలు



తూర్పుపాలెంలో వైఎస్సార్ ఆసరా–మనసారా సభకు హాజరైన మహిళలు

ఐబీతో విద్యావిధానంలో పెను మార్పులు



రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ పెడుతున్న ఐబీ కరిక్యూలమ్‌తో విద్యా విధానంలో పెను మార్పులు వస్తాయి. ప్రైవేట్ పాఠశాలలో ఐబీ కరిక్యూలమ్‌లో చదవాలంటే రూ.3 లక్షల నుంచి నాలుగు లక్షలు ఖర్చు అవుతాయి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తెచ్చారు.

– జయశ్రీ లా విద్యార్థిని, ఉండి

మందుల ఖర్చులకు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అందిస్తున్న సంక్షేమంలో భాగంగా వైఎస్సార్ ఆసరా లబ్ధి నాకు మందులకు ఉపయోగపడుతోంది. ఏడాదికి రూ.9 వేల చొప్పున రుణమాఫీ చేశారు. ఈ డబ్బులు మందులతో పాటు ఇంటి అవసరాలకు ఉపయోగపడుతున్నాయి.

–గుత్తుల లక్ష్మీ తులసి, సిద్ధాంతం

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించకుంటున్న భక్తులు

మొగల్తూరు: ముత్యాలపల్లిలోని ఉన్న బండి ముత్యాలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులు అమ్మవారికి మొక్కిన మొక్కులు తీర్చుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భజరంగ్‌దళ్ శిక్షణ తరగతులు



శిక్షణ పొందుతున్న భజరంగ్‌దళ్ కార్యకర్తలు

యలమంచిలి: విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శని, ఆదివారాలలో దొడ్డిపట్ల గ్రామంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా నలు మూలలు నుంచి వచ్చిన కార్యకర్తలకు ఆరోగ్యరీత్యా వారికి అవసరమైన వ్యాయామం, యోగాసనాలు, సూర్య నమస్కారాలు నేర్పించారు. శిక్షణ కార్యక్రమాలను విశ్వ హిందూ పరిషత్ ఉభయ తెలుగు రాష్ట్రాల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా సంయోజక్ కస్తూరి అఖిల్, సహ సంయోజక్ ముత్యాల చంటి, మండల సంయోజక్ దివి ప్రకాష్, కుంచే చిన్నబాబు పర్యవేక్షించారు.

రోటరీ ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు



ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతీ థియేటర్ సెంటర్ లో ఆదివారం ఉచిత బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది బ్లడ్ షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు కుంపట్ల రాజా, కార్యదర్శి తెలనాకుల కిషోర్ గుప్త, కోశాధికారి శిరిగినీడి రాంబాబు, గనేశ్న రవీంద్రనాథ్, కస్తూరి సుబ్బారావు, పస్పావుల రవికుమార్ పాల్గొన్నారు.

ముదునూరి నాయకత్వంలోనే మత్స్యకారుల అభివృద్ధి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మత్స్యకార నేతలు



నరసాపురం రూరల్: వేములదీవివెస్ట్‌లో మాట్లాడుతున్న నాయకులు

నరసాపురం: టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుపై విమర్శలు చేయడంపై స్థానిక వైఎస్సార్‌సీపీ మత్స్యకార నేతలు మండిపడ్డారు. మాధవనాయుడు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని చెప్పారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మత్స్యకార సొసైటీల సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు అండ్రాజు చల్లారావు మాట్లాడుతూ బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్‌కు రూ.430 కోట్లుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేయించారని చెప్పారు. ఈ పనులను టెండర్ల విశ్వ సముద్ర సంస్థ దక్కించుకుందని వివరించారు. ఈ నెల 9 నుంచి పనులు కూడా మొదలవుతున్నాయని చెప్పారు. ప్రతిపక్ష నేత వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని చెప్పారు. రాష్ట్రంలో జగన్ 1.16 లక్షల మందికి మత్స్యకార భరోసా ద్వారా ఏటా రూ.10 వేలు ఇస్తున్నారని పేర్కొన్నారు. వేట బోట్లకు డీజిల్ సబ్సిడీ రూ.9కు పెంచారన్నారు. మత్స్యకారుల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీ పార్టీ ద్వారా, స్థానికంగా ముదునూరి ప్రసాదరాజు ద్వారా మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మత్స్యకారనేత బర్రి శంకరం మాట్లాడుతూ ముదునూరి నియోజకవర్గానికి ఆక్వా యూనివర్సిటీ తీసుకొచ్చారని చెప్పారు. గతంలో ఏ నాయకుడైనా మత్స్యకారుల సంక్షేమానికి ఇంతలా పాటుపడ్డారా? అని ప్రశ్నించారు. సమావేశంలో సంగాని త్రిమూర్తులు, మూపితి స్వామి, తిరుమాని శ్రీను, పొన్నాల కనకరాజు, కొపనాతి వెంకటసుబ్బయ్య, గంధం మారేష్, బసవాని అర్జున్ పాల్గొన్నారు.

బండారు నోరు అదుపులో పెట్టుకో...!

నరసాపురం రూరల్: నరసాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతున్న స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కృషి మాజీ ఎమ్మెల్యే బండారుకు కళ్లకు కనిపించడం లేదని, మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని వేములదీవివెస్ట్ గ్రామంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ప్రసాదరాజుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, ఆయనను రాజకీయంగా ఎదుర్కొనలేక బండారు లేనిపోని విమర్శలను చేస్తున్నారన్నారు. సొంత పార్టీలో సైతం ఆయనకు ఏ విధమైన గుర్తింపు లేకపోవడంతో విపరీత ధోరణిలో మాట్లాడుతున్నారన్నారు. నరసాపురం అభివృద్ధి విషయంలో 2019కి ముందు ఆ తర్వాత చూసుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో? తెలుస్తుందన్నారు. గతంలోఎమ్మెల్యేగా పనిచేసిన బండారుకు కమీషన్లకు కక్కుర్తిపడి ప్రతి పనికీ ఓ రేటు పెట్టాడని, అలాంటి వ్యక్తి ఇప్పుడు అవినీతి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తన హయాంలో ఎన్నడూ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచన చేని బండారు ఇప్పుడు జరిగే అభివృద్ధి పనులకు ఆటంకం కలుగజేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ మొగల్తూరు మండల అధ్యక్షుడు కర్రి ఏసు, తిరుమాని తాతారావు, తిరుమాని కాంతారావు, తిరుమాని శ్రీను, ఒడుగు శ్రీను, మైల సుధాకర్, తిరుమాని శ్యాంసుందర్, తిరుమాని నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈ–కేవైసీ నమోదు పరిశీలన



ఈకేవైసీ నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: దాళ్వా వరి నాట్లు పూర్తి చేసుకున్న రైతులు ఫిబ్రవరి 10 నాటికి ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని శివదేవునిచిక్కాల, తిల్లపూడి, బల్లిపాడు, దగ్గులూరు, లంకలకోడేరు, వెలివెల తదితర గ్రామాల్లో ఆదివారం ఈ–కేవైసీ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. పంట నమోదు పూర్తి చేసుకోని రైతులకు ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, ఇతర రాయితీలు వర్తించవన్నారు. దాళ్వా నాట్లు 99శాతం పూర్తికాగా మండలంలోని 10 ఎకరాల్లో వరినాట్లు వేసినట్లు వేసినట్లు వ్యవసాయాధికారి ఎం.శ్యామ్యూల్ జాన్సన్ చెప్పారు. వీరిలో 5 వేల మందికి పంట నమోదు పూర్తి చేశామని వివరించారు. మిగిలిన 5 వేల మందికి పంట నమోదును ప్రక్రియ నిర్ణీత గడువులోగానే పూర్తి చేస్తామన్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది జి.సుబ్రహ్మణ్యం, జి.నరేష్, జి.విజయ ఆగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే భయపడకూడదు



మేడపాడులో పరీక్ష పత్రాలను విడుదల చేస్తున్న గుర్రాల వెంకట్రావు

యలమంచిలి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలంటే విద్యార్థులు భయపడకూడదని పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మేడపాడు సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో పది, ఐదవ తగతుల విద్యార్థులకు ఆదివారం మేడపాడు హైస్కూల్లో 27వ యూటీఎఫ్ ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ప్రశ్న పత్రాలను ఆవిష్కరించిన వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదేళ్ల కష్టానికి ఫలితంగా పదో తరగతి పరీక్షలు నిలుస్తాయన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలకు ముందుగా యూటీఎఫ్ ఈ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు చాలా ఉపయోగం ఉంటుందన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రమాణాలను పెంచడానికి ఈ పరీక్షలు ఉపయోగపడుతున్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు ముందుగా ఇటీవల మరణించిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. మేడపాడు హైస్కూల్లో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 120 మంది, తెలుగు మాధ్యమంలో 90 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. కొంతేరు, యలమంచిలి, మేడపాడు, చించినాడ, ఏనుగువానిలంక, మట్లపాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల స్కూల్ కాంప్లెక్స్‌లో 250 మంది ఐదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాశారు. కార్యక్రమంలో మేడపాడు హైస్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ముద్దల గోపాలకృష్ణ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గుత్తిందీవి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తినాయుడు, జిల్లా కౌన్సిలర్ రామేశ్వరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యం



విలేకరులతో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు

పాలకొల్లు అర్బన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అత్యధిక ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు కేటాయించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటించారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు చీకటిమిల్లి మంగరాజు స్పష్టం చేశారు. పాలకొల్లు మాలమహానాడు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భీమిలి, దెందులూరు సిద్ధం సభలు విజయవంతం కావడంతో ప్రతిపక్ష నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా సీఎంగా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తోడేళ్ల, స్టార్ కాంపెనర్లు ప్రచారం చేసినా సీఎం జగన్ ప్రజాదరణ ముందు వారు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలు గత నాలుగున్నరేళ్లలో సంక్షేమ ఫలాలను అందుకున్నారన్నారు. ప్రతీ ఇంటికీ సంక్షేమం అందించిన ఘనత ఏపీ ఒక్కటేనన్నారు. రాష్ట్రంలో అమలు జరిగిన పాలనా సంస్కరణలు దేశంలో మరెక్కడా అమలు జరగలేదని మంగరాజు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ, సీహెచ్ భరత్ పాల్గొన్నారు.

దేవాంగ సంక్షేమ సంఘం ద్వారా విద్య, వైద్య సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న దేవాంగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు వట్టం గణేష్

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాలకు విద్య, వైద్య సేవలందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి దేవాంగ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘ జిల్లా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన వట్టం గణేష్ వెల్లడించారు. పాలకొల్లులో ఆదివారం బట్టల వర్తక సంఘ భవనంలో గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లో సంఘం తరపున ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థిక సహకారం చేయాలని సమావేశంలో తీర్మానించారు. సంఘ గౌరవాధ్యక్షుడు మావూరి సుందరరావు మాట్లాడుతూ దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతీ సేవా కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు నక్కిన చిన్న వెంకటరాయుడు, దేవాంగ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కర్ణ నాగరాజు, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు మానెం బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరీ స్కూల్‌కి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు



ఇండియా బుక్ ఆఫ్ రికార్డు పత్రాన్ని అందిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త డా.కె సరళ

పాలకొల్లు అర్బన్: ఇండియా బుక్ ఆఫ్ రికార్డును ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్ దక్కించుకుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధి వ్యవసాయ శాస్త్రవేత్త డా.కె సరళ చేతుల మీదుగా ఆదివారం స్కూల్ అధిపతులు ఎంఎస్ వాసు, ఎం రాంప్రసాద్ లు అందుకున్నారు. పాఠశాలలో ఈ నెల 2, 3,4 తారీఖుల్లో ఆ స్కూల్‌లో 3వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న 650 మంది విద్యార్థులతో 632 ప్రాజెక్టును తయారు చేసి సుమారు ఒక కిలోమీటరు పరిధిలో వీటిని ప్రదర్శించినందుకు గానూ ఈ రికార్డు లభించింది. ఈ సందర్భంగా డా.కె సరళ మాట్లాడుతూ ఇప్పటివరకు 40వేల మంది ఇండియా బుక్ రికార్డులో నమోదయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సామవేదం వసంతలక్ష్మి, స్కూల్ మేనేజర్ రావాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యాన సంచార వైద్యశాల ద్వారా ప్రతి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 10 మంది వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కరుణాకర్ చౌదరి తెలిపారు. కంటి డాక్టర్ హుస్సేన్ అహ్మద్, జనరల్ డాక్టర్ సుంకవల్లి నీలు మహేంద్ర తణుకు మండలం వేల్పూరు గ్రామం తదితర ప్రాంతాల్లో పర్యటించి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.

నేటి నుంచి వంతులవారీగా సాగునీరు

ఉండి: ఉండి, వెంకయ్య వయ్యేరు కాలువలపై రబీకి సోమవారం నుంచి వంతులవారీ విధానంలో సాగునీరు అందించనున్నట్లు ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈఈ పీఎస్‌వీవీఎస్ మూర్తి తెలిపారు. ఉండి కాలువల పరిధిలోని గణపవరం, ఉండి, పాలకోడేరు, కాళ్ల, భీమవరం మండలాల్లోని 41,151 ఎకరాల ఆయనకట్టు, వెంకయ్య వయ్యేరు, ఓల్డు వయ్యేరు కాలువల పరిధిలో పెంటపాడు, గణపవరం, నిడమర్రు, ఆకివీడు, కాళ్ల మండలాల పరిధిలో 33,962 ఎకరాల ఆయకట్టు సాగులో ఉందన్నారు. రైతులంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వంతులవారీ విధానంలో తమ పంటలకు సాగునీటిని నింపుకోవాలని సూచించారు.

ఉండి కాలువకు..

ఈనెల 5వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు, 18వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 24వ తేదీ ఉదయం 6 గంటల వరకు. మార్చి 2వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 8వ తేదీ ఉదయం 6 గంటల వరకు, 15వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 6 గంటల వరకు, 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 6 గంటల వరకు సాగునీరు వంతులవారీ విధానంలో అందించనున్నారు.

వెంకయ్య వయ్యేరు కాలువకు..

ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 17వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, 24వ తేదీ సాయంత్రం నుంచి మార్చి 1వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, 8వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, 21వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 9వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు సాగునీటి విడుదల ఉంటుందని, రైతులు గమనించాలని డీఈఈ కోరారు.

క్లుప్తంగా

లోక కల్యాణం కోసం అతిరుద్ర మహాయాగం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న గజల్ శ్రీనివాస్

పోడూరు: మండలంలోని కవిటంలో ఈ నెల 11 నుంచి 24 వరకు లోక కల్యాణార్థం నిర్వహించనున్న అతిరుద్ర మహాయాగ మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సేవ్ టెంపుల్స్ భారత్ చైర్మన్ గజల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కవిటం సెంటర్ సమీపంలో పాలకొల్లు–మార్టేరు రహదారి పక్కన చేపడుతున్న ఏర్పాట్లను ఆయన ఆదివారం పరిశీలించారు. లోక కల్యాణం కోసం ఈ మహా యాగం చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. యాగ మహోత్సవాల సందర్భంగా ఇక్కడ ప్రతిరోజూ కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

రోగికి వసుధ సాయం

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాలకు విద్య, వైద్య, సామాజిక సేవలు అందిస్తున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు సేవలు అభినందనీయమని చింతపర్రు గ్రామ ఉప సర్పంచ్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స వెంకట రామకృష్ణంరాజు ప్రశంసించారు. చింతపర్రు గ్రామానికి చెందిన గన్నాబత్తుల నాగేశ్వరరావు గత కొంత కాలం నుంచి పక్షవాతంతో బాధపడుచున్నారు. దీంతో ఆయన కాలు, చేయి, మాట పడిపోయి మంచానికే పరిమితమయ్యారు. దీంతో ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజు దృష్టికి స్థానిక కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు తీసుకువెళ్లారు. దీంతో స్పందించి రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని సంస్థ నుంచి ప్రకటించారు. ఈ సహాయాన్ని ఆదివారం ఉపసర్పంచ్ వెంకట రామకృష్ణంరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేగేశ్న కృష్ణంరాజు, పెద్దిరెడ్డి శ్రీను, కత్తిముక్కల కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా కోశాధికారిగా పవన్‌కుమార్



పవన్‌కుమార్

పాలకొల్లు అర్బన్: ఉమ్మడి ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా కోశాధికారిగా పాలకొల్లు పట్టణానికి చెందిన శ్రీ మన్యం జగ్గమ్మ గారి సత్రం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ నంబూరి గంగా శ్రీపవన్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏలూరులో ఆదివారం జరిగిన సంఘ ఎన్నికల్లో తనను కోశాధికారిగా ఎన్నుకున్నట్లు పవన్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

పేకాట స్థావరాలపై దాడి.. 18 మంది అరెస్టు

పాలకోడేరు: వేర్వేరు చోట్ల పేకాటాడుతున్న స్థావరాలపై పోలీసులు దాడిచేసి 18 మంది జూదరులను అరెస్ట్ చేశారు. పాలకోడేరు మండలంలోని పెన్నాడ, కుముదవల్లి, కోరుకొల్లు గ్రామాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై నాళం శ్రీనివాసరావు తన సిబ్బందితో ఆదివారం దాడి చేశారు. మూడు గ్రామాల్లో 18 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.4 వేల 224 నగదును స్వాధీన పర్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని సోమవారం భీమవరం కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు.

కోడలుపై అత్త ఫిర్యాదు

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పరిధిలోని గాంధీ నగర్‌కు చెందిన పి.సాయిలక్ష్మిని ఆమె కోడలు నాగ వెంకట పద్మ కొట్టినట్లు ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శేషావతారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

కాకినాడ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కోమటి మాధవి

పాలకోడేరు: కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న మోగల్లుకు చెందిన గంగుల బలరాముడుకు గ్రామ వలంటీర్ కోమటి మాధవి అక్కడికి వెళ్లి ఆయనకు వృద్ధాప్య పింఛన్ అందజేసింది. అలాగే అక్కడే ఉన్న బలరాముడు భార్య పద్మావతికి కూడా వైఎస్సార్ అభయ హస్తం లబ్ధిని అందజేసింది. దీంతో ఆ వృద్ధ దంపతులు రాష్ట్రానికి మరలా వైఎస్ జగనే ముఖ్యమంత్రి కావాలంటూ మనస్ఫూర్తిగా దీవించారు.

11 నుంచి శిక్షణ తరగతులు

భీమవరం: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర శిక్షణ తరగతులు ఈనెల 11, 12 తేదీల్లో భీమవరం క్లాత్ మర్చంట్స్ భవనంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సుబ్బరాజు, ఎం.రామాంజనేయులు తెలిపారు. అందరూ హాజరై సంఘానికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.